కోరికలేని పురుషుడికి కోరిక కలిగిన శుభవేళ ఎలా వుందో చూడండి!

# కోరిక

ఆకెళ్ల రామచంద్రరావు



నిట్టమధ్యాహ్నం—
సూర్యుడు నడినెత్తి కొచ్చాడు. ఎండ నిప్పులు చెరుగుతోంది. వేడిగాలి సుళ్ళు తిరుగుతోంది.

పైడ్రాజు "రాజు టైలర్స్" మూసేసి భోజనానికి బయలేరాడు. ఇంటికి చేరేసరికి బనీను పూర్తిగాను చొక్కా చాలాభాగం చెమటతో తడిసిపోయింది.

"అమ్మా! అన్న మెట్టవే! బాగా ఆకలేస్తంద్" గడపలో కడుగు పెడ్తూనే చొక్కానీ. బనీన్ని విప్పేసి తలుపుకి తగిలిస్తూ గట్టిగా కేకేశాడు.

"నీకోసమే సూత్తూండా. వొచ్చి కూకో బేగ" అంది ముసల్ది వంటింట్లోంచే.

ముసల్దాని పేరు నాగరత్తమ్మ. అంతా "రత్తమ్మ" అంటారు. రత్తమ్మ పైడ్రాజుకి అమ్మకాదు—అమ్మమ్మ!

తన కళ్ళెదురుగా ఒక్క ఏడాది తేడాలో ఒక్కగానొక్క కూతురూ, అల్లుడూ పోవడంతో పైడ్రాజుని రత్తమ్మే పెంచింది.

తల్లి నెరగని పైడ్రాజు రత్తమ్మనే •అమ్మా•ని పిలుస్తాడు. అతనికి అమ్మ. నాన్న. తమ్ముడు. చెల్లెలు. అమ్మమ్మ - అన్నీ ఆమే!

ఆమె ప్రాణం అతను!

"పులుసు చాలా బాగుందే. కాసింత

# అ(న)ంతఃపురంలో పక్షులు

## గాడిదల

హృదయాంతఃపురాల్లో
గుండెల ాయల్లో
విశాలమైన ఆత్మల మైదానాల్లో
విశ్వగీతం
ప్రేమవాదం
సమవేదం
నిత్యం గానం చేసే పక్షులు
సహృదయుని స్పందన కోసం
తుఫాన్ ఆర్తసి
ఆక్రందన కోసం
నిరీక్షణలో తపిస్తూ
చీకటి బీళ్ళల్లో
వెన్నెల చినుకులు వర్షిస్తూ
జీవిస్తాయ్....
నిశ్శబ్ద సౌందర్య దాహాన్ని
అతీత చైతన్యపు పానశాలలో
ఆత్మికానుభూతి మధుపాత్రల్లో
ాల్యరహితంగా
ఆస్వాదిస్తున్న మేం గాడిదలం
అవసర చైతన్యంలో
కొట్టుమిట్టాడే
ఈ మట్టిమనిషికేమర్థమవుతాం?
"జ్ఞానోదయం" దిక్కుల్లో
మొలిచేది కాదు.
ఆత్మ సందుల చిక్కుల్లో
వెలుగువెల్లువై ప్రవహించేది...,
చిమ్మ చీకటి కొమ్మల్లో
పుష్పజ్వాలగా ఎగసేది.
అయినా —
మాకెందుకు "జ్ఞానోదయం"
మా నివాసమే 'చైతన్యశిఖరం'

—వల్లెల

("అనంతపురంలో గాడిదలు" కు సమాధానంగా)

---

ఎయ్యి" అని మరి కాస్త వేయించుకున్నాడు.

పుల్సు వడ్డిస్తూ పైడ్రాజుని చూసింది రత్తమ్మ. అతని తల్లో అక్కడక్కడ నెరిసిన వెంట్రుకలు ఆమె కళ్ళబడ్డాయి.

"తనెత్తుకు పెంచిన ఏడాది కూనేనా ఈడు! ఆడే పెదోడవుతున్నాడు. ఇంక తనెన్నాళ్ళుంటది? ముప్పై ఏళ్ళొ సన్నాయి-ఎదవ సన్నాసి. పెళ్ళి జేసుగోరా అంటే ఇస్తు! రేపు తన పేనం గుటుక్కుమంటే ఈడికి దిక్కెవరు?"

ఆ ఆలోచన రాగానే గతుక్కుమంది రత్తమ్మ.

'లాభంలేదు. ఈడికి ఎంటనే ఓ గుంట నట్టుగొచ్చి ముడెట్టెయ్యాల. ఎదవ సన్నాసి! తనూ, తనకొట్టూ తప్ప మరో దేసేలేదు. ఇంటి రాగానే ఇంత కూడెట్టే దిక్కన్నా ఉండాలా!'

అనుకుంటూ మరి కొంచెం రొయ్యల పుల్సు పైడ్రాజు కంచంలో వడ్డిస్తూ మొదలెట్టింది:

"ఏరా బాబూ! పెళ్ళిజేసుగోరా! ముసలి ముండని నే నెన్నాళ్ళుంటారా?" అంది భయపడ్తూనే.

"పెళ్ళి ఊసు నాకాడ తేవొద్దని ఎన్నిసార్లు జెప్పానే? నే జేసుకోను. నువు సత్తానంటావా! సత్తే సావు! అంతేగాని ఎవత్తెనో నాకంటగట్టి నన్ను సంపవాక!" చిర్రెత్తుగొచ్చింది పైడ్రాజుకి.

"పోన్లేరా బాబు! నే సత్తేగాని ఈడికి బుద్దిరాదు. కూడొండిపెట్టే దిక్కులేకపోతే ఆడకే తెలుస్తాది." సణుక్కుంటూ అవతలకి పోయింది రత్తమ్మ

రత్తమ్మ తెచ్చిన పెళ్ళి ప్రస్తావనతో ఒళ్ళుమండి గబగబా అన్నం తినేసి లేచిపోయాడు. పైడ్రాజు.

"ఛీ ఎదవ వాడుగోల! ఈ ముద్దె ముసలి ముండ కంచంలో అన్నమెట్టి పెళ్ళో పెళ్ళో అని పానం తీత్తోంది. దాని మొకం! దానికేటి తెల్సు? సేసుగున్న నాయాళ్ళంతా ఏం సుఖపడేడుత్తున్నారు? సూద్దంలా! పెళ్ళే జేసుకోవాలేటి? అంతగా అవసరమైతే తసలాటోడ్నుద్ధరించటానికి సాలా మందున్నారు. చటుక్కున అతని మనసులో "సుబ్బులు" మెదిలింది!

ఆమె ఊహల్లోకి రాగానే అతని పెదవిపై చిరునవ్వు అలుముకొంది.


"నేపోతన్నా! తలుపేసుగో!" అంటూ తక్కున మామిడి చెక్కల తలుపు చప్పుడయేలా దగ్గరగాలాగి చక్కాపోయాడు. చక్కగా సంపాయిస్తున్నాడు పైడ్రాజు.

అతని దృష్టంతా సంపాదన మీదే! మరోయావలేదు! డబ్బుంటే చాలు ఏదైనా కాళ్ళ దగ్గరకొచ్చి పడ్తుందని గుడ్డినమ్మకం అతన్ది!

అందుకే అతగాడు పెళ్ళి గురించిగూడా ఎప్పుడూ ఆలోచించలేదు.

అలా ఆలోచించాలనే విషయం ఆలోచించదగ్గదిగా కూడా అతనెప్పుడూ అనుకోలేదు!

అందుకే ముసల్దావిషయం అంతగా మొత్తుకున్నాకూడా ఆ విషయాన్నక్కడే



చక్కె_ట్టేసి చక్కా_పోయాడు।

*   *   *

ఆదో చిన్న ఊరు।
ఆ ఊరి మధ్యగా ఓ రోడ్డు!
అదే ఆ ఊరికి ప్రాణం, నడి బొడ్డు।

ఆ రోడ్డు మీద అన్నీ కొట్లేకాదు. పెద్ద పెద్ద ఇళ్ళుకూడా ఉన్నాయి.

ఆ కొట్లలో పెద్ద పెద్ద అక్షరాల్తో "రాజు టైలర్స్" బోర్డు — ఇట్టే ఎవరి చూపునైనా ఆకట్టిస్తుంది. పైడ్రాజు షాపు।

ఆ ఊళ్ళో వున్నది అతనొక్కడిదే టైలరింగ్ షాపుకాదు అయినా ఆ ఊరు కుర్రకారునంతా తన నేర్పరితనంతో ఇట్టే ఆకర్షించగల పైడ్రాజు షాపది।

అక్కడున్న ఇళ్ళలో సుబ్బులిల్లొకటి।


మామూలు పౌడర్లతో శుభ్ర పరిస్తే
అసహ్యమైన గీతలు పడవచ్చు



తళతళతప్ప విమ్ ఏదీ మిగల్చదు
దీనిలో శుభ్రపరిచే శక్తి 50% అదనంగా ఉంది.

ఏ యితర శుభ్రపరిచే పౌడర్లకన్నా విమ్‌లో డిటర్జంట్ ఎక్కువగా ఉంది. అందుకే శుభ్రపరిచే దీని అదనపు శక్తి, తక్షణమే జిడ్డునూ, మరకలనూ పూర్తిగా తొలగిస్తుంది. పౌడర్ యొక్క మరకలు ఏమాత్రం మిగిలిపోవు.
అంతేగాకుండా, ఇది మెత్తని పౌడర్ కావడం వలన చక్కగా, గీతలు పడకుండా శుభ్రపరుస్తుంది, దేనినైనా సరే తళతళ మెరిసేలా శుభ్రపరుస్తుంది విమ్!




ఈ ప్యాక్ కొన్నప్పుడు మీకు 25% కన్నఎక్కువ ఆదా

ఈ హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన 600 గ్రాములు మరియు 2.5 కె.జి. ప్యాక్‌లలోనే దొరుకుతుంది. విడిగా మాత్రం అమ్మబడదు.

లింటాస్-V.56-203 TL

సం ప్ర దా య మా ధు రి

# మందార మకరందాలు

శ్లో॥ సతాం సాప్తపదీ మైత్రీ। సత్ప్రతాం త్రిపదీ వఃతా।
సత్ప్రతామపి యే సంతి। తేషాం మైత్రీ పదేపదే॥

మంచివారు ఏడడుగులు కలిసి వేసేసరికి స్నేహితులు అవుతారు. మరీ మంచివారికి మూడడుగులలోనే మైత్రి కలుస్తుంది. ఉత్తమోత్తములకు అడుగడుగునా మిత్రులు ఏర్పడుతూనే ఉంటారు.

కంఠస్థం చేయాలి

ఇల్లంటే ఇల్లుకాదు. పాక! అయినా శుభ్రంగా, అందంగా ఉంటుంది.

సుబ్బులు పాక. పైడ్రాజు కొట్టు ఎదురెదురు.

కానీ సుబ్బులుకి పైడ్రాజుకి చుక్కెదురు.

సుబ్బులు మిసమిసలాడుతూ ఉంటుంది.

పైడ్రాజూ మిసమిసలాడుతూ ఉంటాడు! కాని అందంలో కాదు. దుస్తుల్లో!

సుబ్బులు కనిపిస్తె పైడ్రాజు మనసు అతనికే తెలీని భాషలో గుసగుస లాడుతూంటుంది. అతన్ని చూడగానె చిర్రెత్తుకొస్తుంది ఆమె మనసుకి!

ఇలా వాళ్ళ మనసుల్లో వున్న విషయాలు మనసుల్లోనే వుండిపోయాయి. రోజులు మాత్రం దొర్లిపోతూనే వున్నాయ్.

వాళ్ళిద్దరికీ చుక్కెదురైనా భిన్న ధృవాల్లా ఆకర్షించుగున్నారు! దాని క్కారణం ఆ ఊళ్ళో షర్టు, పాంటు వేసుగుని సినిమాలో బొమ్మలా కనబడే కొద్దిమందిలో పైడ్రాజొకడు!

అందుకే సుబ్బులు పైడ్రాజుతో రాజీ పడింది.

ఆమె నవ్వుని చూస్తే అతనికేమిటోగా వుంటది!

ప్రస్తుతానికి ఒకళ్ళ నొకళ్ళు కనువిందు చేసుగుంటూ కాలక్షేపం చేస్తున్నారు.

ఉత్తుత్తి కనువిందుకాదు, సిజమైన విందు కావాలని పైడ్రాజు మనస్సు తహతహ లాడుతోంది.

కాని అందుకు వాళ్ళ పల్లెటూరు అవకాశం కల్పించడంలేదు. పోనీ పట్నంపోయి సర్దాగా సినిమా చూద్దాం రమ్మని సుబ్బుల్ని ఎన్నోసార్లు బలవంతం పెట్టాడు పైడ్రాజు. ససేమిరా అంది సుబ్బులు.

సుబ్బులు పట్నంరాదు, ఈ పల్లె అవకాశమీయదు. ఎలా! పైడ్రాజుకి పెద్ద సమస్యలా తయారైంది సుబ్బులు. అతనికి ఇంకో సమస్య రంగడు. వాడు దాని మావ. వాడో రౌడీ

వాడికీ, సుబ్బులుకీ ఏ సంబంధం లేకపోయినా వాడొచ్చి గొడవ చెయ్యడానిక్కి సుబ్బులుతో వాడికున్న బంధుత్వం చాలు. వాడో తలనొప్పి.

వాడి దృష్టిలో పడకండా గుట్టుచప్పుడుగా వ్యవహారం చక్కబెట్టుకోవాలి.

ఇహపోతే సుబ్బులు తండ్రి సీతన్న. వాడో సత్తెకాలం మనిషి. వాడ్నెలాగైనా బుట్టలో వేయచ్చు. వాడో పెద్ద సమస్య కాదు.

అతని ఆలోచనల్తో సంబంధంలేకండా కత్తెరతో తను పనిని చేసుకుపోతున్నాయతని చేతులు!

అతని ఆలోచన్లు ఆమెచుట్టూ నే తిరుగుతున్నాయి.

అప్రయత్నంగా తలెత్తి సుబ్బులు ఇంటి గుమ్మంకేసి చూశాడు.

అప్పుడే ఆమె తలుపు గొళ్ళెం పెట్టి రోడ్డు మీద కొచ్చింది.

"ఈ టైంలో ఎక్కడికి బయల్దేరిందబ్బా! అరె, ఇలాగే వత్తాంది" తను కోరుకుంటున్న దోర జామకాయ చేతి కందుతోంది.

పైడ్రాజు మనసు ఆనందంతో గంతులేసింది.

సుబ్బులు పైడ్రాజుని చూసింది.

మెరుస్తున్న అతని కళ్ళుచూసి, ఆనందంతో ఆమె కళ్ళూ మెరిశాయి!


నెమ్మదిగా అతని షాపుని సమీపించింది.

ఆమె మెట్టు మీద వేస్తున్న ఒక్కొక్క అడుగుతో అతని మనసు ఆనందంతో ఒక్కొక్క మెట్టే ఎక్కుతోంది.

తలెత్తి ఓరగా ఆమెని చూశాడు ఆమె పొట్టమీదపడ్డ సన్నని నొక్కుని చూడగానె మనసు "ఝల్లు"మంది. షాక్ తగిలినట్లైందతనిక్కి! లోపలికడుగు పెడ్తూనే పైడ్రాజు బల్ల మీదికి ఎర్రజాకెట్టు గుడ్డ సుతారంగా విసిరింది, తనెందుకొచ్చానో చెపుతూన్నట్టు!

"ఏంపిల్లా! ఏటికత?" బలవంతాన చూపు లామెనుంచి మరల్చుకొంటూ అన్నాడతను.

"కతలేం లేవు" కిసుక్కున నవ్వింది



పైడ్రాజు కొట్టు కలయజూస్తూ.

"బొత్తిగా కనపడ్డం మానేశావు...." అతనేం మాట్లాడుతున్నాడో అతనికర్థం కావడంలేదు.

"అదేటది! ఎదరిల్లు. రోజూ సూత్తునే వున్నావుగా! కనపడ్డం లేదంటావేటి!" నీ సంగతర్థమైందిలే అన్నట్లు మెత్తగా నవ్వింది. తడపడ్డాడు పైడ్రాజు.

"ఇదుగో! ఇది బేగా కట్టియ్యాల!"

"బేగా అవదు. అరిజంటు పన్లున్నాయ్." ధైర్యంగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాడు.

"అదేం కుదర్దు. రేపియ్యాల అంతే!"- అంది ఖచ్చితంగా.

ఆమె అలా మాట్లాడుతూంటే తనేం మాట్లాడాలో అర్థం కావడంలేదు పైడ్రాజు!

"నే పోతా!" అంది మెల్లిగా రోడుమీదకి చూస్తూ.

పైడ్రాజు కళ్ళతోనే నొచ్చుగున్నాడు. అంత తొందరగా వెళ్ళిపోవడమేనాని! ఏమిటో చెప్పాలనుంది. కానీ చెప్పలేకపోతున్నాడు....రెండడుగులేసి మళ్ళీ వెనక్కి వచ్చి అంది సుబ్బులు.

"జాకెట్టు వెంటనె కుట్టిచ్చావంటే సున్నుండలెడతా." నవ్వాపుకుంటూ "సున్నుండలిష్టమేనా" అడిగింది.

తలూపాడు పైడ్రాజు - 'సున్నుండలేటి నువు పెడితే గడ్డికూడా తింటా'ననుకుంటూ.

"అయితే రా! రేపు మద్దెనెల .... మా అయ్య పట్నం పోతాడు. కసింత మనుషుల్ని సూసిరా" దగ్గరగా వచ్చి గుసగుసలాడినట్లని తుర్రుమంది.

అంతే!

ఆ క్షణం నుంచే పైడ్రాజు మనస్సు మనస్సులో లేదు.

ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు సుబ్బులు గురించె ఆలోచన్లు!

ఎలాగో క్షణమో యుగంగా తెల్లారి.... ఎండెక్కి.... మధ్యాహ్నామైంది. ఎండ విరగ్గాస్తోంది. వేడిగాలులు వీస్తున్నాయి.

ఆలోచనల్తో అంతకన్నా వేడెక్కిపోయింది పైడ్రాజుబుర్ర! అతనికి భోజనం వేళైంది.

అయినా ఆకలవడంలేదు. తినాలనిపించడంలేదు!

తనకిప్పుడర్జంటుగా కావాల్సింది అన్నం కాదు - సుబ్బులు!

సుబ్బులు కావాలి!

అతని ఆలోచన్లన్నీ ఆమె చుట్టూనే!

వాచీ చూసుకున్నాడు పన్నెడయింది.

ఆశగా సుబ్బు లింటికేసి చూశాడు పైడ్రాజు.

(రు. 5000/-ల ఆకర్షణీయ బహుమతులు)

ఈ సంవత్సరపు గొప్ప ఆఫర్ ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు : వాచ్, కెమెరా, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ (మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి: అమెరికన్ డిజైన్ లేక ఆర్ట్ సిల్క్ ప్రింటెడ్ చీర రు. 60/- మాత్రమే. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం న్యాయమైనది మరియు న్యాయరీత్యా చట్టబద్ధమైనది మరియు ఇది ముఖ్యమైన షరతుగల పోటీ.

| | | |
|---|---|---|
| 7 | 12 | 5 |
| 6 | 8 | 10 |
| 11 | 4 | 9 |

సహాయమునకు 24

నిబంధనలు : తెల్లకాగితంపై నమూనాలో ఇవ్వబడిన రీతిగా గళ్ళ గీసి 5 నుండి 13 వరకు గల అంకెలను ఒకసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 25 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3. ఒకకుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 4. మా కార్యాలయమునకు మొదటగా చేరిన ఎంట్రీకు స్పెషల్ బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి. వివాదములు ఆలీఘర్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే

ఆఖరి పోస్టింగ్ తేదీ : 23-6-78

ATLAS TEXTILES (AJS-25) P. B. No. 95, ALIGARH-202001.

మార్గో సబ్బు

కేవలం చర్మాన్ని శుభ్రపరచటమే కాదు-దానికి క్రిమి సంహారక, ఏంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి.

యీ మధ్యనే ప్రచురించిన ఒక ప్రఖ్యాత పరిశోధనా కేంద్రం యొక్క పరీక్షల ద్వారా యీ విషయంవెల్లడయింది.

ప్రకృతి యొక్క ప్రత్యేక కానుక నీమ్ ఆయిల్ [వేపనూనె]తో తయారు చేయబడింది మార్గో సబ్బు. మార్గో సబ్బు కేవలం చర్మాన్ని శుభ్రపరిచే 'టోయ్‌లెట్' సబ్బు మాత్రం కాదు. దీనిలో ప్రకృతి సిద్ధమైన మూలికలు, ఔషధ లక్షణాలు పూర్తిగా వున్నాయి

ఈ కారణం వల్ల మార్గో సబ్బు 1920 నుండి నేటివరకు ఒకే విధంగా జనప్రియమైని.

అన్నివయస్సుల వారికి — అన్ని కాలాలకు చర్మాన్ని ఆరోగ్యంగా, సౌందర్యంగా ఉంచటానికి ఒకే ఒక సబ్బు—మార్గో




IDL/MGN/1Te

నెలకు రూ. 1000/-లు
సంపాదించండి

ఎలక్ట్రిక్ గైడ్ రు. 10/-; ఫొటోగ్రఫీ రు. 6/- టైలరింగ్ & కటింగ్ గైడ్ రు 6/-; 100 బొమ్మలతో వివాహజీవితం రు. 6/- 88 బొమ్మలతో మెడికల్ సెక్స్ గైడ్ రు. 8/- డ్రాయింగ్ & పెయింటింగ్ రు. 8/-; 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8/-; 300 కాటేజి ఇండస్ట్రీ గైడ్ రు. 12/- సబ్బు తయారీ రు. 5/- ప్రతి దానికి రు. 1.50 పోస్టేజి.

ILFA BOOK DEPOT (AJ)
25, Rafatganj, Aligarh,

డా॥ పి.వి.కె.రావ్, B A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య, హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగముచిన్నది గుట, శీఘ్రస్ఖలనము - శుక్లనష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్. తెనాలి. ఫోన్ : 700

SUVARNA

తెల్ల మచ్చలు

మా స్వస్తికా బూటి తెల్లమచ్చరంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేష్‌రంజన్' ఆయుర్వేదిక్ పెంటడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు లాభం లేకున్న తిరుగి ఇచ్చివేసెదము... ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN
(S.5)
P. O. Katri Sarai (Gaya)

సరిగ్గా అదే సమయంలో ఇంట్లోంచి బైటికొచ్చాడు సీతన్న.

సరిగ్గా అదే సమయానికి ఆమె పైడ్రాజు కేసి చూసింది.

చటుక్కున తల తిప్పేశాడు పైడ్రాజు.

"నే ఎల్తాత్తామరి. రేత్రి తొమ్మిది గంటలకు కారుకొచ్చేతా. జాగర్త!"

నెమ్మదిగా తల తిప్పి అటు చూశాడు పైడ్రాజు. సీతన్న గబగబా వెళ్ళిపోతున్నాడు. సుబ్బులక్కడే నిలబడుంది. సీతన్న వీధి మలుపు తిరిగే వరకూ పైడ్రాజు చూపులతన్నే అనుసరించాయి. వెంటనే సుబ్బులు వేపతని దృష్టి మళ్ళింది.

ఆమె ముఖంలో భావాల్ని సరిగ్గా చదవలేకపోయాడు పైడ్రాజు. ఓ నవ్వు నవ్వాడామెకేసి చూసి.

సమాధానంగా నవ్వలేదు సుబ్బులు.

రోడ్డు మీదికి అటూ ఇటూ చూసింది సుబ్బులు.

ఎవరూ తమని గమనించడం లేదు.

మరోసారి పైడ్రాజు కేసి చూసి చిన్నగా నవ్వి లోపల కెళ్ళిపోయింది.

పైడ్రాజు అమాయకుడేం కాదు. విషయం గ్రహించాడు.

వెంటనే కొట్టు మూసేసి రోడ్డు మీదకి వచ్చాడు.

ఒక్కసారి ట్రాఫిక్ పోలీసులా వీధిని పరకాయించి రక్కున సుబ్బులు పాకలో జొరబడ్డాడు.

అతనా ఇంట్లోకి ఎప్పుడూ వెళ్ళలేదు. ఆదే మొదటిసారి!

ఆశ్చర్యంగా ఉంది పైడ్రాజుకి.

పైకి మామూలు పాకలాగే వున్నా లోపల చాల విశాలంగా. శుభ్రంగావుంది. ముందరో పెద్ద గది - అది రెండుగా విభజించబడింది. దానికి చేర్చి అవతలో చిన్న గదిలాంటి స్వరూపం. ఇదె ఆ పాక ఆకారం.

ఏ వస్తువు ఎక్కడుండాలో సర్దిపొందికగా వుంది. "సుబ్బులులాగే ఆమె పాక కూడా ఎంతో అందంగా వుంది" నాల్గు వేపులా చూస్తూ అనుకుంటున్న పైడ్రాజు "కూకో" అన్న మాటతో వులిక్కిపడి అటుకేసి చూశాడు.

సుబ్బులు! తన సుబ్బులు!

సిగ్గుల దొంతర్లా అవతల గుమ్మంలో నిల్చుంది. సిగ్గుతో ఆమె అందం మరింత వికసించినట్లనిపించింది. ఈ అందం మరి కొద్ది సేపట్లో తన సొంతం కాబోతోంది. చటుక్కున ఆమెని దగ్గరి లాక్కుని ముద్దు పెట్టుకోవాలనిపించింది. తడుముకోలేకాడు వెంటనే గుర్తొచ్చింది వీధి తలు పేయలేదని.

హడావుడిగా తలుపుకేసి నడిచాడు.

కిసుక్కున నవ్వింది సుబ్బులు అతని హడావుడి చూసి!

ఆమె నవ్వు చూస్తూంటే అతనికి మతి పోతోంది.

తలుపేసి వెనక్కి తిరిగాడు.

తనూ ముందుగదిలోకొచ్చి గుమ్మాని కానుకుని నిల్చుంది సుబ్బులు.

ఆమెనలా చూస్తూ అక్కడే నిలబడిపోయాడు పైడ్రాజు.

"నిలబడే వున్నావేం! కూకో!" చిన్నగా నవ్వింది. ఆ మాటలనేటప్పుడామె కంఠంలో పలికిన జీర అతడ్ని మరింత రెచ్చగొట్టింది.

ఆమెను దగ్గిరికి లాక్కుని ఏమేమో చేసేయాలి.

చుట్టూ చూశాడు.

అక్కడ ఒక్క నులక మంచమే కన్పించింది.

"దీని మీదేనా" ఆ మంచాన్ని చూపిస్తూ కొంటెగా అడిగాడు.

మళ్ళీ నవ్వింది సుబ్బులు!

అదే నవ్వు! కోర్కెల్ని రెచ్చగొట్టే నవ్వు!

ఇక ఆ అందాన్ని వుపేక్షించలేడు.

దగ్గరగా వెళ్ళాడు.

ఆమె భుజంమీద చెయ్యేశాడు.

వెంటనే సిగ్గుతో కూడిన అనుభూతితో తల పక్కకి తిప్పింది.

రెండో చెయ్యి నడుంమీద వేసి దగ్గరకి లాక్కున్నాడు.

కనిపించే అతని ఆరాటం. కనిపించని ఆమె ఆరాటం - పోటీపడ్డాయి!

కొన్ని మధుర క్షణాలు నిముషాల్లోకి దొర్లిపోయాయి.

వాళ్ళ ఆనందానికి అడ్డుగోడ కడుతూ తలుపు చప్పుడు!

"సుబ్బులూ! సుబ్బులూ!"

"రంగడి గొంతది"! గుర్తు పట్టాడు పైడ్రాజు.

ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు.

అతని గుండెల్లో రైళ్ళు డీకొన్నాయ్!

తనేం జరక్కూడదనుకున్నాడో, ఏం భయపడ్డాడో అదే జరిగింది.

ఎలా తప్పించుకోవడం?

ఎలా?

"వాడి కంటబడితే ఏమన్నా వుందా! నెత్తురు కళ్ళజూస్తాడు. ఒక వేళ వాడు నెత్తురు కళ్ళ జూడకపోయినా తను తిరిగి రేపెల్లుండి ఊళ్ళో జనాన్ని చూడగల్డా?

ఇన్నాళ్ళూ తను కష్టపడి వూళ్ళో సంపాదించిన పేరు.

అతని మనసు మొద్దుబారిపోతోంది.

కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది.

అలాగే కూర్చుని కళ్ళు మూసుకున్నాడు భయంతో.

సుబ్బులు పరిస్థితీ ఇంచుమించు అలాగే వుంది.

అయినా తనే ముందు కోలుకుని ఒక్క క్షణం ఆలోచించి లేచి నిల్చుంది.

"సుబ్బులూ! సుబ్బులూ!" మళ్ళీ తలుపు చప్పుడు.

పులి అరుపు విన్న లేడిలా ఉలిక్కిపడ్డాడు పైడ్రాజు

ముందు ఎండలో చిగురుటాకులా కుతకుత లాడిపోయింది సుబ్బులు.

సుబ్బులు ఏ బళ్ళోనూ చదువుకోలేదు. కానీ పరిస్థితిని సరిగ్గా అంచనా వేసింది.

కట్టూ బొట్టూ సర్దుకుంది.

గది సర్దింది.

అవాక్కయిపోయిన పైడ్రాజు చెయ్యి పట్టుకుని మూలకి లాక్కెళ్ళి నులకమంచానికీ, గది గోడకీ మధ్య ఉన్న జాగాలో కూర్చోపెట్టింది. పైన రెండు బట్టలు ఆరేసింది.

అన్నీ క్షణాల్లో జరిగిపోయాయి!

పైడ్రాజు మెదడెప్పుడో పని జేయటం మానేసింది. యాంత్రికంగా ఆమె చెప్పినట్టే చేశాడు.

తృప్తిగా నిట్టూర్చి తలుపుకేసి నడిచింది సుబ్బులు.

"ఏటే! ఇందాకట్నుంచీ పిలుత్తూంటే పలకవూ! ఏమైపోయావ్?" అంటూ తలుపులు తెరిచీ తెరవగానే లోపల అడుగు పెట్టాడు రంగడు.

"ఏటి మావా! అయ్య పట్నంపోయాడు. సంగతేలగ్గాని రాడు. ఏం తోచక నిదరోతన్నా! నువ్వొచ్చితలుపు బాదేశావు."

ఆవలించింది.

"ఏటీ ఆ మొద్దు నిదర!" ఆశ్చర్యంగా ఓ సారి ఆమెకేసి చూసి మళ్ళీ తనే అన్నాడు.

"చాలా ఆకలవుతోందే! తిండానికేమన్నా ఎట్టవూ!"

నిర్బంగా వక్కనేవున్న నులకమంచం మీద చతికిలబడ్డాడు.

వాడి కాళ్ళు మాత్రం కనిపిస్తున్నాయి పైడ్రాజుకి. గుండె దడదడ లాడింది. "నాయాల ముందు మీదున్నాడు. తిండి గావాల్ట! ఖర్మ! ఈ లం....కొడుకు అప్పుడే ఎల్లేలా లేడు" అనుకుంటూ గోడకు మరింత నొక్కుకుపోయాడు.

"అయ్యో నువ్వెప్పుడూ అడగవు మావా! ఏం లేవు" నొచ్చుకుంది సుబ్బులు

"పోనీగాని పెద్ద కొడవలి ఓపాలియ్యవే కరణప్పంతులింట్లో తుమ్మ కొట్టాల! ఆరి

## ఉదయం

మసక చీకట్లు యింకా
ముసురుకుంటూ వుండగానె
కోడి కూత పెడుతుంది.

అర్ధరాత్రి అర్ధాంతరంగా
అహరహం అంటూ వుండగానె
సూర్యోదయం అగుపిస్తోంది.

శ్రీ విరించి

కాడేం లేవుట! నాలుగు మూలలా పరికిస్తూ అన్నాడు.

ఆ కొడవలి సరిగ్గా పైడ్రాజు కాళ్ళదగ్గరుంది!

'ఇటొస్తాడేమో!' భయంతో వణికిపోయాడు కొడవలతని కంటికి మృత్యుదేవతలా కన్పిస్తోంది!

"తన్నిప్పుడు వాడుచూస్తే తుమ్మ మాటేమోగాని ఆ కొడవలితో వేసేమొదట నెటు తన్నే!" అతని నరాలు బిగుసుకుపోయాయి.

"అయ్యోక్కడెట్టాడో తెల్దుమావా! సందల వచ్చి తీస్కపో"

"అలాకాదే....ఇప్పుడు అరిజంటు....ఆ తుమ్మ కొట్టాల....ఆ డబ్బుల్తో మందు కొట్టాల...." చిరునవ్వు రంగడ మీసంతో దోబూచులాడుకుంది

సుబ్బులు వెతగడం మొదలెట్టింది. రంగడుకూడా కొడవలికోసం గాలించ సాగాడు.

"ఈ ఎదవ ఎతక్కండా ఎల్దు. ఇయాల తన సావు మూడింది" పైడ్రాజు ప్రాణాలు పైపైనే పోయాయి.

"సూడుమావా! బైట సూరులో వున్ని గురుతు" వాడ్ని బైటికి పంపాలని సుబ్బులు

"ఏటీ సూర్లో వుందా!" అంటూ బైటకి నడిచాడు.

పైడ్రాజు ప్రాణం కొంచెం కుదుట పడింది.

"హమ్మయ్య!" అనుకుంది సుబ్బులు

పైడ్రాజు మెల్లిగా కొడవలి చేతిలోకి తీసుకుని సుబ్బులుకి అందించాడు.

గుడ్లు పెద్దవి చేసుకుని, కొడవలందుకుని పైడ్రాజును దాక్కోమని సైగచేసింది.

"మావోయ్! ఇదుగో ఈడుంది...." అని తనే బైటికి పరుగెత్తింది వాడెక్కడ లోపలి కొస్తాడోననే భయంతో

"ఎదిటియ్యే! గారం గుడిస [illegible] నీ అయ్య!" కొడవలందుకుని రొద్దెక్కాడు రంగడు

లోపలికొచ్చి భళున తలుపేసింది సుబ్బులు. పైడ్రాజుమీద కప్పిన బట్టలు తొలగించింది.

తలెత్తి ఒక్కక్షణం సుబ్బులు మొహం కేసి చూశాడు పైడ్రాజు

అతని మొహంలో రంగులు మారాయి. ఎదో నిశ్చయాని కొచ్చాడు.

పులినోట పడకుండా బిడ్డను కాపాడుకున్న తల్లిలా వుంది సుబ్బులు

"నా! ఎల్లిపోనాడులే శనోడు!"

అంతసేపు ప్రాణాలరచేతి పెట్టుకుని ఆ మూల నక్కిన పైడ్రాజు కీళ్ళు పట్టినట్లనిపించాయి. ఓపికంతా కూడదీసుకుని బైటికొచ్చాడు.

చెమట! ఒళ్ళంతా చెమట!

బనీను తడిసి ముద్దైపోయింది! ఒకసారి తన వాలకం చూసుకున్నాడు తన మీద తనకే అసహ్యమేసింది.

అతని దగ్గరగా వచ్చి కావలించుకోబోయింది సుబ్బులు.

గబుక్కున. పక్కకి తప్పుకున్నాడు పైడ్రాజు!

ముందుకు పడబోయి తమాయించుకుంది!

ఆశ్చర్యంగా. అయోమయంగా చూసింది అతని వంక.

పైడ్రాజిదేమీ గమనించే స్థితిలో లేడు.

త్వరత్వరగా గుమ్మంకేసి నడిచాడు.

ఛ! ఏటి దొంగబతుకు! ఆ రంగడ్ని సూడగానే ఎంత భయపడిపోయాడు! మనుసుల్లేకుండా సూసి ఇల్లల్లో దూరే కుక్కకి, తనకి తేడా ఏటి?

సిగ్గుతో అతని మనసు కుంచించుకుపోతోంది.

ధడాలున తలుపు తీసుకుని రోడుమీది కొచ్చాడు!

అతని ప్రవర్తన అయోమయంగా ఉంది సుబ్బులుకి. అలాగే చూస్తూ నిలబడిపోయింది

"వెంటనే ఎవర్తో ఒకతిని తనకి నచ్చింవాన్ని తెచ్చి ముడెట్టెయ్యమని సెప్పాలి మువల్దాన్ని!" ఇంటికేసి వడివడిగా అడుగులేస్తూ తన్లోతాను అనుకొన్నాడు పైడ్రాజు.

★